కంఠిపట్టుచీర

-బి. లక్ష్మీకుమారి

విజ్ఞాంతారిల్లో పెండ్లి గుడివి తాంబూలచర్వణ మొన రిస్తూ పెట్టిల్లికి వచ్చిన కమలమ్మకు గదిలో కొడుకు, కోడలు ఏదో చెప్పుకు నవ్వుకోటం వినిపించింది. అంతే! ఇక ముందుకు పోగలే దామె కాళ్లు. ఓరగా మేన తలుపుగుండా రాధిక కనిపించింది. అంత ముదురు, లేత కాని ఆకుపచ్చ కంచి పట్టుచీరకు, ఎర్రని బోర్డరులో జరీతో అటు ఇటు తొండాలెత్తి అభిషేకిస్తుండగా, మధ్య వర్ణానని అయిన గజలక్ష్మి ఎంతగానో బట్టిం ఆ చీరలో ఆర్ద్రపురుగు రంగు ట్యాంకిల్‌లో వైలాన్ చోళీ, వదులుగా వేసుకున్న పొడుగాటి జడలో తురిమిన దానంతులు, కనకాంబరాలు, కమ్మలిండా కాటుక, పట్టుచీర పాలంమీద వయారైనంత కుంకుమ! మగనికి తమంపాకు అంది స్తున్న రాధిక కమలమ్మ కంటికి పెండ్లి రూపెత్తిన శ్రావణలక్ష్మిలా కనిపించింది.

"ఈనాటి అలంకరణ ఏ కెంతో బాగుంది, రాధికా! నువ్వేమో పేరంటమని, అదని చెప్పి జారుకోవాలనుకున్నా శ్రావణలక్ష్మిలా చెంతకు వచ్చిన గృహలక్ష్మిని చేజార్చుకునేంత వెర్రివాణ్ణి కాదు!" అంటున్న కృష్ణపై మాటలు కమలమ్మకు వినపడలేదు.

ఆ చీరను, రాధికను చూస్తూంది. గత స్మృతులలోకి పరుగిడనున్న ఆమె మనస్సు ఈ మాటలతో మరి తిరిగి రానంది. ఆ చీర. . .

ఆ చీరకు, తనకు ఏదో విడివడని అనుబంధముంది. అవు ఏ చీరను తన కన్నెకలలు ఈడేరే తరుణంలో, తలంబ్రాల శుభసమయంలో తన అక్క ఆడబడుచు కట్టుకునిరాగా చూసింది. పెళ్లివారు తన కలలంటి చీర పెడితే. . . అంత భాగ్యమా! అలాంటి చీర కాదుకదా, అసలు పట్టుచీర మాటే తలపెట్టక ఏవో రెండు మామూలు చీరలతో పని అయిందనిపించుకున్నారు. తన కోరిక కోరికగానే ఉండిపోయింది. మిగిలిన తరవాయికూడా మితంగానే తీర్చి కోడల్ని తీసుకువెళ్లారు కమల అత్తవారు.

ఆషాడమాసానికి పుట్టింటికి పోబోతున్న కమల తన కోరికను భర్తచెవిలో వేసి శ్రావణమాసంలో నేనా ఆ కోరిక తీర్చుకుందామనుకుంది. కాని అంతటి చనువు, అవకాశము అతగాడు కమల కివ్వలేదు. అంత కెక్కువ అధికారం తీసుకునే అవకాశం గంపెడు బలగం గల ఆ ఇంటిలో కమలకు రాలేదు. దానాదీనా నోట్లో మాట నోట్లోనే ఉంచుకుని కమల పుట్టింటికి చక్కా వచ్చింది. కొత్త కోడళ్లు కలలు కనే శ్రావణమాసం వచ్చినా, కమల అత్తారింట్లో శ్రావణ పట్టు ఆచారం లేని కారణంగా గుట్టు చప్పుడు కాకుండా వెళ్లిపోయింది.

మళ్లీ తను అత్తవారింట్లో అడుగు పెట్టింది. కాలం గడిచి పోతూంది. రాత్రి ఏ పది గంటలకో పొద్దు పోయి చాకిరీతో అలసి సొలసి పడకటిల్లు చేరిన తనకు నిద్ర ముంచుకు వచ్చేది. అంతకుముందే నిద్రావశుడైన అతనికి తన ఆవసరం తీర్చుకునేందుకే తన్ను మరో ముచ్చట్లకు అవకాశమే ఉండేది కాదు. సరి! తెల్లవారిందంటే "ఎవరికి వారే యమునాతీరే."

సంవత్సరాలు దొర్లిపోసాగాయి. కమల అత్తారితరపు బంధువుల ఇంట్లో పెళ్లి వచ్చింది. పెళ్లికి తప్పనిసరిగా కమల వెళ్లవలసి వచ్చింది. అప్పటికే కమల పెళ్లికి పెట్టిన రెండు కోయంబత్తూరు చీరలు వలిగి పీచులు రేగిపోయాయి. అయినా ఆమె కున్న వాటిలో అవి మంచివే కనక వాటినే తీసుకువెళ్లింది. మళ్లీ ఆ చీర అక్కడ ప్రత్యక్షమయింది! ప్రతివాళ్లు ఆ చీర కట్టుకున్నావిడ చుట్టూ చేరి ఆ చీరను గురించి ముచ్చటించేవారే! ఆ సంఘటనతో తనలో కొంచెం సన్నగిలుతూ వచ్చిన కోరిక తిరిగి కొమ్ములు, రెమ్ములు వేయసాగింది.

ఎట్లాగయితేనేం వీలు చిక్కించుకుని జంకుతూ ఆ విషయం భర్త ముందు పెట్టింది కమల. ఆయన కమలకేసి వాడిగా చూసి, "ఎంత ఖరీదు?" అన్నాడు. "మారో, నూట పాతికోట!" అంది కమల. ఆయన ఒక్కసారి ఉలిక్కిపడి, "ఒక్క చీర కోసం వంద రూపాయలా! ఆలోచిద్దాంలే" అని వాయేశాడు.

ఆ ఆలోచనలతో సంవత్సరాలు దొర్లాయి. ఇంట్లో పెళ్లిళ్లు, పేరంటాళ్లు, చదువులు సంధ్యలు అవిచ్ఛిన్నంగా సాగిపోతున్నాయి., కాలక్షేపం కోసం అరసంచి రూపాయలు మింగి రేడియోకూడా వెలిసింది. ఇన్నింటిలో రాదిది కమల చీర, తీరదిది కమల కోరిక! తను పట్టి చేతకానిది! 'ఎదురుతిరిగితే ఎందుకు కొనరేం?' ఎదురుతిరిగింది మనస్సు. పోట్లాడింది, ఏడ్చింది, రెండు రోజులు అన్నం, నీళ్లు మాని సత్యాగ్రహం చేసింది. ఫలితం శూన్యం. "నిండింట్లో కూర్చుని ఆ రాగాలూ భోగాలూ ఏమిటమ్మా! అంతగా ఏడవాలనుంటే ఏ చెట్టుకిందో పడి ఏడవక!" సాధించింది అత్తగారు. భర్త పళ్లెత్తి వంకరించకుండానే, "అడదానివి, అత్తింటికోడలివి! అలిగి పన్ను సాధించే దేమిటి?" అన్న ధీమా పడకలో, చూపులో ప్రదర్శించాడు. కలికి కన్నీటితో సాధించలేనిదేమో లేదంటారు కాని, విరసుడైన భర్తముందు మరింత మంకనయ్యేందుకేతన్న మరెందుకు పనికిరాదని కమలకు అనుభవపూర్వకంగా తెలిసివచ్చింది.

'తన కోరిక తీరదు! వాళ్లు తీర్చరు' అనుకునేసరికి అది మనస్సులో పెద్ద గిలియై తన వ్యక్తిత్వాన్నే సవాలుచేస్తున్నట్లనిపించింది. అయినా తనేం చేయగలదు? మౌనంగా ఆ ఏడుకొండలవాని పటం ముందు నిలబడి, "కోరిన కోరికలు తీర్చే స్వామివంటారే

"నాకు తెలుసురా నువ్వు చెప్పబోయేది. భర్త తీర్చాలని కలలుకన్న కోరికని కొడుకు తీరిస్తే, తగుదు నమ్మా అని అందుకునేంత సిగ్గుమాలినదిరా మీ అమ్మ!" అంది, మురిసి మురిపించగల నేర్పు కలిగిన కొడుకును కన్న ఆ తల్లి.

నిన్ను! చీరలాంటి చిన్న కోరిక తీర్చరాని దయిందా? అయినా నువ్వు పురుషుడివే! అడదంటే నీకూ అలుసే, మరి! ఛీ! చీరలాంటి చిన్న కోరికనుకూడా సాధించుకోలేని జీవిత మేం జీవితం! ఈ అసమర్థమైన బ్రతుకు కర్థ మేమిటి?' అని వాపోయేది మనసులో. అయినా పైకి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించి గృహిణిగా పాలిందాతనం కాపాడుకోవటం నేర్చుకుంది.

ఒకసారి ఏదో పేరంటానికి వెళ్లింది, తనో ఇమిటేషన్ సిల్కుచీర కట్టుకుని. "అదేమిటండీ! మళ్లీ ఇల్లాంటి చీర కొన్నారు! ఎంతయినా రాజరాజే, ఐంటు ఐంటే. పట్టుచీర కొనలేకపోయారా?" అంది ఒక తెలిసి నావిడ.

తన ఇమిటేషన్ చీరలాంటి పట్టే పెదవుంమీదికి తెచ్చుకుని, "రాజు రాజే, ఐంటు ఐంటే అయినా, అది ఒక చీర కొనే డబ్బుతో ఇవి మూడు చీరలేనా కొనచ్చు. ఆ ఒక్క చీరే ప్రేడుమార్కులా పదే పదే ఉపయోగించేబదులు ఈ మూడు చీరలు మార్చి, మార్చి కట్టుకుంటే పోయిగా ఉంటుంది. పైగా, వందలు పోసి కొన్న చీరను పదేపదే కట్టుకోవాలన్నా, తడపాలన్నా ప్రాణం కటకటలాడిపోతుంది. ఏమయినా, ఈ కరువు రోజుల్లో వందలకి వందలు బట్టల కోసం తగలెయ్యాలంటే మనస్కరించదు సుమండీ!" అంది.

"ఆ మాట నిజమే, తల్లీ! చిన్నదాని పైనా లాగా చెప్పావు, ఇప్పు డిల్లా మంచివిళ్లలా వందలకి వందలు బట్టలకు తగలేస్తున్నారు కాని, మా కాలంలో మే మెరుగుదుమా" మెచ్చుకుంది అక్కడే కూర్చున్న ఓ పెద్దముత్తైదువు.

పాపం, ఆవిడ కేం తెలుసు లోగుట్టు! ఆ ఇమిటేషన్ చీరమీదుగా తన ఆకాంక్ష దాని పైకి బుద్ధిమంతురాలిలా మసిపూసి మారేడుకాయ చేస్తూందని. అట్లా తన పైవాడిక జీవితంలో ఐదు, ఆరు ఏళ్లు దొర్లిపోయాయి. తన ఒడిలో కృష్ణ వెలిశాడు. వాణ్ణి తను ఒళ్లో పడుకోపెట్టుకుని ఆ కంచి పట్టుచీర కథ ఎన్నోసార్లు చెప్పేది. "అమ్మ తీరని కోర్కెనీ వేనా తీరుస్తావా, నాన్నా!" అని అడిగేది. వాడు బోసినవ్వులు గుమ్మరిస్తూ తన పమిట చెంగుతో ఆడుకుంటూంటే, అప్పుడే తన కోరిక తీరినంత సంబరపడి హృదయాని కత్తుకునేది వాణ్ణి.

కాలచక్రంలో కొన్ని ఏళ్లు గడిచిపోయాయి. కమల కమలమ్మయింది, అత్తగారయింది. వయస్సుతోపాటు కోరికలు ఉడిగాయి. తొలి జీవమందుకున్న కృష్ణ తల్లికి చీర తెద్దామని పావుకి వెళ్లాడు. ఎదురుగుండా ఆ చీర! ఎన్నో ఏళ్లుగా తన తల్లి కలలు కంటున్న చీర! మరి ఆలోచించకుండా కొనేసి కొండంత సంబరంతో తల్లి కా చీర అందించాడు. ఆ చీరకేసి పిలోచనగా చూస్తూ, "ఉంచరా! శ్రావణమాసం వస్తూంది! కోడలికి తీసుకెడదాం. ఓ కాసు బంగారంకూడా కొని మహాలక్ష్మిబొట్టు వేయించి తీసుకురా! లక్షణంగా వరలక్ష్మి పూజ చేయించవచ్చు!" అంది.

వెళ్లబోయిన కృష్ణ ఏదో చెప్పబోయాడు. "వాకు తెలుసురా నువ్వు చెప్పబోయేది. భర్త తీర్చాలని కలలు కన్న కోరికని కొడుకు తీరిస్తే తగుదునమ్మా అని అందుకునేంత సిగ్గుమాలినదిరా మీ అమ్మ!" అంది అతన్ని మరి మాట్లాడనీయకుండా.

వర్తమానంలోకి రాబోతున్న కమలమ్మ అనుకుంది, అంత విందుగా ఆ చీర కట్టుకున్న తనని చూసి భర్త మెచ్చుకోవాలని, ఆ మెచ్చుకోలులో మైమరిచి తను అయన ఎదిలో తలదాచుకోవాలని. కాని తండ్రి చేయిపట్టి పనిని కొడుకు చేశాడు. ఆ మురిసిపోయేది కమల కాదు రాధిక. ఎక్కడైతే ఏం! మురిసి మురిపించగలిగిన నేర్పు కలిగిన కొడుకుని కన్నతల్లిగా ఆమె హృదయం శ్రావణమాసంలో గోదావరిలా ఉప్పొంగింది.

ఆనందంతో, తన్మయత్వంతో కనులు తెరిచిన కమలమ్మకు కోడలు వంగి పాదా లద్దుకోటం కనిపించింది. ★